# National Voters' Day Celebrated in Dravidian University

25.01.2018

8వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని  ద్రావిడ విశ్వవిద్యాలయంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు గురువారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వర్శిటీ మెయిన్ గేటు వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ  గారు మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు నమోదు చేసుకున్న వారు నమోదు చేసుకోనివారిని వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించి, వారు ఓటరు నమోదు చేసుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించవలసింది విద్యా సంస్థలని అన్నారు. అదేవిధంగా ఓటరుగా నమోదు కాబడ్డ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మంచి సమాజాన్ని నిర్మించుకునేందుకు ఓటును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించడం వలన సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకుని మంచి ప్రభుత్వ పరిపాలనకు సహకరించినట్లు అవుతుందని, దాని వలన సమాజం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ఓటు వేసే రోజు సమయం వృథా అవుతుందనో, ఓటు వేయకపోవడం వలన వచ్చే నష్టం ఏమీ లేదనో భావించి ఓటు హక్కును వినియోగించుకోకపోవడం మంచి పౌరుడి లక్షణం కాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య జి. బాలసుబ్రమణియన్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్. పెంచలయ్య, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





